నవ్య వీక్లి

FRIST PAGE

# మొదటి పేజి

FRIST PAGE FRIST PAGE FRIST PAGE FRIST PAGE



## శ్రీరమణ

నవ్య వీక్లి

# మొదటి పేజి

---

## శ్రీరమణ

MODATI PAGE

Sriramana

Line Drawing (cover)

Bapu

Cover Design

Ramakrishna

First Edition: October, 2006

© Writer

Published by:

MONICA BOOKS,

Plot No.103, Road No. 71,

Nava Nirman Nagar, Jubili Hills,

Hyderabad 500033

This book is digitized by Kinige Digital Technolgoies Pvt. Ltd.

© Author

© Sriramana

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# మొదటి మాట

ఏ పత్రికకు అయినా సందర్భానుసారంగా తన మాట చెప్పడానికి, ఎడిటర్‌కి కాస్తంత చోటు అవసరం. ఆ విధంగా నాకు సంక్రమించిన చోటే "మొదటి పేజి". సంపాదకులలో కొందరు "త్రికాల" వేత్తలుంటారు. నేను రెండు కాలాలతో సరిపెట్టుకున్నాను. నవ్య వీక్లి ప్రారంభం నుంచి యీ శీర్షిక నడుస్తూనే వుంది. కొన్ని నాకు నచ్చినవి వున్నాయి. బయటవారు మెచ్చినవి కొన్ని వున్నాయి. నవ్య సహోద్యోగులు వారం వారం విధిగా బావుందని చెబుతుంటారు. డిటిపి చేసిచ్చే మిత్రుడు రామచంద్రారెడ్డి, తప్పులు దిద్దే భాస్కర్‌లు కేవలం ఒక చూపుతోనే ప్రశంసించే సామర్థ్యాన్ని పెంపొందించుకున్నారు. జి.ఆర్ .మహర్షి కొంచెం పై సంగతి వేసి, వారం వారం మీరెట్లా రాయగలుగుతున్నారంటూ చక్కలిగింతలు పెడతాడు. ఇవన్నీ కొద్దిసేపు గాలిమీద తేలుస్తాయి. వీక్లి మార్కెట్లోకి వెళ్లాక, ఆ సంచికలో వారి కవిత లేదా కథ వచ్చిన వారిలో ఒకరిద్దరు ఫోన్ చేసి మొదటి పేజి బావుందంటారు. ఇవన్నీ చిన్న చిన్న ఆనందాలు. ఒక మంచి మాట కొత్త వుత్సాహాన్నిస్తుంది.

కొందరు పాఠక మిత్రులు "మొదటి పేజి" పుస్తకంగా రావల్సిందేనని మారాం చేశారు. ఎవరైనా అంటే, మెత్తపడాలని నేనూ సిద్ధంగా కూచుని వున్నాను. నాకు ఏ పుస్తకం అచ్చు వేస్తున్నా – మన రాష్ట్ర తొలి స్పీకర్ అయ్యదేవర కాళేశ్వరరావు జ్ఞాపకం వస్తారు . ఆయన చైనా పర్యటన చేసొచ్చి మావో మీద ఒక పుస్తకం రాశారు. పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి పుస్తకం విడుదల

చేశారు. ఆ సందర్భంలో "యీ పుస్తకం నేనెందుకు రాశానో చెప్పుకోండి " అంటే విలేకరులకు సవాల్ విసిరారు. ఒకరు మీకు మావో అంటే ఇష్టం అనీ, మరొకరు అభిప్రాయ వ్యక్తీకరణ కోసమనీ, యీలా రకరకాల జవాబులు చెప్పారు. చివరకు కాళేశ్వరరావు "అదేం కాదు , పుస్తకంగా వేస్తే నలుగురూ చదువుతారని వేశాను" అని కరెక్ట్ ఆన్సర్ చెప్పారట !

నేను కూడా నలుగురూ కొని చదువుతారనే ఆశతోనే యీ పనికి దిగాను. మోనికా బుక్స్, శివసాయి గ్రాఫిక్స్ వీరంతా నా విషయంలో తగని మొహమాటస్థులు. ఆ మొహమాటాన్ని యిలా పుస్తక రూపంలో మీ ముందుంచాలని తాపత్రయ పడ్డాను. అట్లాగని శీర్షికలో వచ్చినవన్నీ యిందులోకి దించలేదు. కొన్నింటిని కుదించాను.

ఆంధ్రజ్యోతి యాజమాన్యానికి, ఐ. వెంక్రటావుకి –

ఆ మధ్య మాటల మధ్యలో నవ్వలో మొదట చదివేది మొదటి పేజీనేనని ముఖం మీద కమిట్ అయిన సహృదయ మిత్రులు ఎడిటర్ రామచంద్రమూర్తికి –

నా ధన్యవాదాలు.

హైదరాబాద్ **శ్రీ రమణ**

దీపావళి – 2006

# క్రమాలంకారం


సెలవలోచ్ ........ 12

పునర్ జాగృతి ........ 14

రెడీమేడ్ యుగం ........ 16

అనవసరపు తిప్పలు ........ 18

పుణ్యం – పురుషార్థం ........ 20

కడదాకా..... ........ 22

అక్షరాలు ........ 24

ఆచరణ ........ 26

జానపదాలు ........ 28

చిన్న సరదా ........ 30

ఉదాసీనత ........ 32

పుస్తకం ........ 34

సిఫార్సులు ........ 36

కళాఖండాలు ........ 38

సర్కస్ ఫీట్ ........ 40

సృష్టికి మూలం ........ 42

ధర్మసందేహం ........ 44

సీత చెప్పిన కథ ........ 46

చెరగని జ్ఞాపకాలు ........ 48

ఆ తాత ఎవరో ? ........ 50

పుణ్యం – పురుషార్థం ........ 52

జిజ్ఞాస ........................................................................ 54
అక్షరం ........................................................................ 57
మన సంస్కృతి ........................................................................ 59
మహాత్ముడు ........................................................................ 61
చిట్కాలు మారతాయి ........................................................................ 63
తరాల అంతరం ........................................................................ 65
ప్రసంగాలు ........................................................................ 67
పాత పాట ........................................................................ 69
కొన్ని ముక్కలు ........................................................................ 71
చిన్న సాయం ........................................................................ 73
చిత్తశుద్ధి ........................................................................ 75
తెలుసు......తెలుసు ........................................................................ 77
రెండు అద్భుతాలు ........................................................................ 79
ఒక్క మాట ........................................................................ 81
కరుణ ........................................................................ 83
శ్రేయోభిలాషి ........................................................................ 85
విచక్షణ ........................................................................ 88
నాలుగో సింహం ........................................................................ 91
సహనం ........................................................................ 93
మనిషి కోసమేనా ? ........................................................................ 96
మంచికి నిర్వచనం ........................................................................ 98
చెవుల పిల్లి ........................................................................ 100
కస్తూరి మృగం ........................................................................ 102
పెద్ద మనసు ........................................................................ 104

దేవుడు......107
పెళ్లి సందడి......109
నిగ్రహం......112
ఆకుపచ్చని వెన్నెల......115
టీమ్ స్పిరిట్......117
చైతన్య స్రవంతి......119
గొంతులో గోళి......121
పల్లకీ గడ......123
అమ్మ......125
పచ్చల వేదిక......127
జడివాన......129
ఒక నిజం......132
ఎండమావి......134
వడ్డించిన విస్తరి......136
వెలుగు......139
బాల్యం......142
దూరపు కొండ......144
రథచక్రం......146
అదే కథ......149
కిటికీ......152
నేను......154
సువర్ణాక్షరాలు......157
స్వయంకృతం......159
చెద పురుగులు?......162

ప్రకృతి..........164
అడుగులు..........166
ఇదో రకం..........168
మనసు..........170
ఏది స్వర్గం ?..........172
జీవ లక్షణం..........174
నీడలు..........176
ముడి సరుకు..........178
శ్రమ..........181
సూది కన్ను..........183
భయం..........185
సృష్టి..........187
కిరీటం..........189
కుట్ర..........191
ప్రతిరూపం..........193
చిన్న ప్రయత్నం..........195
మూడో పావురం..........197
కాంతి..........200
విదేశీ..........202
భాగస్వామ్యం..........204
నల్లనయ్య..........206
పునర్జన్మ..........209
నక్షత్రం..........211
నమ్మకం..........213

తప్పు ........................................................................................215

శాపం ........................................................................................217

సుఖం ........................................................................................219

షికారి........................................................................................221

అతడు – ఆమె ........................................................................................223

రంగవల్లి ........................................................................................225

పుస్తకం........................................................................................228

సంగీతం ........................................................................................230

ఎడారి ఓడ ........................................................................................232

బొమ్మ ........................................................................................234

సంస్కారం........................................................................................236

కప్పు........................................................................................238

ఒక నేత ........................................................................................240

వాళ్లు ముగ్గురు ........................................................................................242

దిష్టి........................................................................................244

చిన్నమాట ........................................................................................247

బంగారు బరిణె........................................................................................249

శిల్పం ........................................................................................251

చిల్లర ........................................................................................253

రంగురాయి ........................................................................................255

వేదం ........................................................................................257

భోజుడు ........................................................................................259

ఒక కుర్చీ ........................................................................................261

వరద ........................................................................................263

మనవాడు ..........265
నివాళి ..........267
శిల్పి..........269
మార్పు ..........272
సాధన..........274
ఒకదృశ్యం ..........276
అందం ..........278
ఒక నవ్వు..........280
దీపశిఖ..........282

# సెలవలోచ్

"సెలవు.. ....సెలవు" అనే మాట చక్కని సంగీతంలా ధ్వనిస్తుంది. సెలవు అనగానే పిల్లలకు కోతి కొమ్మచ్చి ఆట స్ఫురిస్తుంది. పెద్దలను తెలియని హాయి ఆవరిస్తుంది. ఈ సారి "ముందస్తు వేసవి" మండిస్తోంది. పరీక్షలు అయిపోయి కొత్త స్కూళ్ళు, కొత్త తరగతులు, పిల్లల కళ్ళముందు కదలాడుతూ ఉంటాయి. యూనిఫారాలు, పుస్తకాలు మారిపోయి, ఫెళ ఫెళలాడుతూ కొత్తవి వస్తాయి. కాని కొందరు పాత స్నేహితులు మిస్ అవుతారు. కొత్త నేస్తాలు దొరికే దాకా కొంచెం స్తబ్దత తప్పదు. కొద్ది రోజులు సీతాకోక చిలుకలను, పావురాలను కుక్కేసి వల కప్పుకు పారిపోతున్న ఆటో రిక్షాలు రోడ్ల మీద కనిపించవు. సూర్యోదయానికి ముందే హడావిడి పడుతూ టిఫిన్ బాక్సు సర్దుతూ, మరో చేత పాపకి గోరు ముద్దలు తినిపిస్తూ, ఇంకో పక్క ఎక్కాలు వల్లె వేయిస్తూ అష్టావధానం చేసే తల్లులకు కాస్తంత విశ్రాంతి అయినా, సెలవ మాట మర్చిపోయి ఉలికిపాటు పడుతూనే ఉంటారు. ఆటో రిక్షా ఇంటి ముందు ఆగినట్లు, అదే పనిగా హారన్ కొడుతున్నట్లు అలవాటుగా అమ్మలకు అలికిడి అవుతూనే ఉంటుంది. ఇప్పుడు సెలవలకు సెలవలు ఇచ్చేశారు. సొంతం ఎల్‌కెజి అవకుండానే, సొంతం పరీక్షలు కాకుండానే పిల్లలను మళ్ళీ ఏ కొత్త చదువులో పడెయ్యాలా అని మమ్మీడాడీలు ప్లాన్ సిద్ధం చేసేస్తున్నారు. ఒకప్పుడు జామిచెట్ల కొమ్మల మీద, కాలవ గట్లని, మామిడి తోపులలో చిన్నతనాలు చిందులు వేసేవి. ఇప్పుడు వాతావరణం మారిపోయింది. సెలవలు రాగానే తాత గారింటికి , మామయ్య వాళ్ళ ఊరు వెళ్ళే

ఆనవాయితీకి సెలవైంది. ఇప్పుడు మన పిల్లల బాల్యం జైలు శిక్షలా మారింది. పెరోల్ మీద విడిచి పెట్టే ప్రసక్తి కూడా లేదు.

విశాల ప్రపంచంలో చదువు నాలుగు గోడల మధ్యన మాత్రమే ఉందనుకుంటే పొరబాటు. గొప్ప గొప్ప బ్రాండ్ నేమ్‌లు, వేలకు వేలు ఫీజులు కలిగిన "హాయ్ స్కూల్స్‌లో" పిల్లలను చేర్చడం స్టేటస్ సింబల్ అయింది. నేటి కల్చర్‌లో భాగం అయింది. గుబురుగా పొదలాగా పెరగాల్సిన పిల్లలు వెదురు గడల్లా ఎదుగుతున్నారు. జీవితం అంటే ఎన్నో దినుసుల కలయిక. "బియ్యం గింజలు ఏ చెట్టుకు కాస్తాయి, ప్యాకెట్టు పాలు ఏ ఫ్యాక్టరీలో తయారవుతాయి" అని అడిగే దశలో నేటి మన సిటీ పిల్లలు ఉన్నారు. పార్కులో ప్లాస్టిక్ కుండీలలో పెరిగే క్రోటన్ మొక్కలను తలపింప చేస్తున్నారు నేటి బాలబాలికలు. వాళ్ళు స్వేచ్ఛగా అడవిలో మొక్కల లాగా పెరగాలి. చెంచాలతో కాకుండా తమ చేతులతో తీసుకుని తిని ఏపుగా విస్తరించాలి. వేళ్ళు, కొమ్మల ద్వారా ఆహారాన్ని అనుభవాలను అందుకోవాలి. మొక్కలు పెరిగి మాను కట్టాలి. కాయలూ పళ్ళూ ఇవ్వాలి. పిట్టల గూళ్ళకు ప్రతి కొమ్మా నెలవు కావాలి. స్వచ్ఛమైన గాలిని పంచి పెట్టాలి. అంతే గాని వెదురుగడలా పెరిగితే ప్రయోజనం లేదు. ★

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/kbook.php?id=2304](http://kinige.com/kbook.php?id=2304)

* * *

**Read other books of Sriramana @**

[http://kinige.com/kbrowse.php?via=author&name=Sri+Ramana&id=361](http://kinige.com/kbrowse.php?via=author&name=Sri+Ramana&id=361)